# ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల మండలి

హుమాయూన్ నగర్, హైదరాబాద్ - 28.

PBX : 040-23399645 to 647, Fax : 23397353; Website : www.apkvib.org


## గ్రామీణ ఉపాధికల్పన పథకం

# మార్జిన్ మనీ పథకం

మన జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి రూపకల్పనయే ఖాదీ గ్రామీణ పరిశ్రమల విధానము. గ్రామ పరిసర ప్రాంతాలలో లభ్యమవుతున్న ముడి సరుకులను సమర్థవంతంగా ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువమందికి ఉపాధిని కల్పిస్తూ గ్రామీణ అవసరాలు తీర్చుటయే ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల యొక్క ముఖ్యోద్దేశము. దీనికి అనుగుణంగా భారతదేశస్థాయిలో 1957లో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ ఏర్పడగా, ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల మండలి 1959లో ఏర్పాటు చేయబడినది.

## ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి అంటే

చేతివృత్తులు, చిన్న పరిశ్రమల పనులలో నైపుణ్యం కలిగిన వారికి చేయూతనిచ్చి, తద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదపడేటటువంటి ఈ మండలికి ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమీషన్ తగినన్ని ఆర్థిక వనరులను సమకూరుస్తుంది. గ్రామ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠపరచి, ఉపాధి నిమిత్తం గ్రామీణులు పట్టణాలకు వలసపోయే దుస్థితిని అరికట్టి, వారి ముంగిట్లోనే ఉపాధి కల్పించడానికి ఈ మండలి కీలకంగా కృషిచేస్తుంది.

## మండలి ముఖ్యోద్దేశములు

1. నైపుణ్యం, ఉత్సాహంగల గ్రామీణులలో ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొందించడం.
2. గ్రామీణ పరిశ్రమలలోని వస్తు ఉత్పత్తుల లాభదాయక విక్రయానికి దోహదం చేస్తూ గ్రామాలలో వ్యవసాయేతర రంగాలలో స్వయంఉపాధి మరియు జీవనోపాధి అవకాశాలను కల్పించడం.
3. విస్తృతస్థాయిలో పరిశ్రమలు నెలకొల్పి, అభివృద్ధి సాధనలో ప్రముఖ పాత్ర వహించేందుకు కృషిచేయడం.

## ఖాదీ అంటే

గ్రామాలలో స్థాపించబడే చిన్న పరిశ్రమ, స్థిర మూలధనపు తలసరి పెట్టుబడి రూ. 50,000/-లు మించని పరిశ్రమ. అయితే అట్టి పరిశ్రమ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ వారిచే ఆమోదించబడిన పరిశ్రమ అయివుండాలి. (అట్టి పరిశ్రమల జాబిత యిందులో పొందుపరచబడింది)

## సహాయం పొందుటకు ఎవరు అర్హులు

1. గ్రామీణ వృత్తి పనివారలు
2. గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువత
3. గ్రామ ప్రాంతాలలో నమోదు చేయబడిన సహకార సంఘాలు, వ్యాపారేతర సంస్థలు, యాజమాన్యాలు
4. స్వయం సహాయక బృందాలు

## ప్రస్తుతము అమలులోవున్న పథకము : గ్రామీణ ఉపాధికల్పనా పథకము (గ్రామీణ రోజ్‌గార్ యోజన)

ఈ పథకము 1996-97 సంవత్సరము నుండి అమలులోకి వచ్చినది. ఈ పథకములో పరిశ్రమ స్థాపనకయ్యే ఋణమును జాతీయ, గ్రామీణ, ప్రయివేటు షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంకుల నుండి నేరుగా పొందవలసి యుండును.

పరిశ్రమను నడుపుటకు కావలసిన స్థలవిస్తీర్ణము, షెడ్డు నిర్మాణము, కావలసిన యంత్ర పరికరములు, వ్యాపార నిర్వహణ ధనము మొదలగు వివరములతో కూడిన ఒక నివేదికను తయారుచేసుకొని జిల్లా కేంద్రములోని ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల మండలి అధికారిని సంప్రదించవలసి ఉంటుంది.

జిల్లా ఉప/సహాయ సంచాలకులు, లబ్ధిదారుని నివేదికను పరిశీలించి ఋణ మంజూరీ కొరకు జాతీయ/గ్రామీణ బ్యాంకుకు సిఫారుసు చేస్తారు. (1-4-2004 నుంచి ఈక్రింది బ్యాంకులు మాత్రమే ఖాదీ బోర్డుకు కేటాయించబడినవి. అవేమనగా 1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 2. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 3. విజయాబ్యాంక్, 4. ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్, 5. ఆంధ్రాబ్యాంకు, 6. యూనియన్ బ్యాంకు, 7. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 8. దేనా బ్యాంకు (ఈ బ్యాంకులు స్పాన్సర్ చేసిన గ్రామీణ బ్యాంకులు), 9. జిల్లా సహకార బ్యాంకులు, 10. షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంకులు.

## మార్జిన్ మనీ మంజూరీ

జాతీయ మరియు గ్రామీణ బ్యాంకువారు ఋణమును మంజూరుచేసిన పిదప, వ్యవస్థాపకుడు తన పరిశ్రమను స్థాపించుటకు మొదటి విడత ఋణం విడుదల జరిగిన 15 రోజుల లోపల బ్యాంకు ద్వారా వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఖాదీబోర్డు అధికారికి పంపించినట్లయితే వాటిని పరిశీలించి ఖాదీబోర్డు హైదరాబాదు వారికి సిఫారుసు చేసి మార్జిన్ మనీ మొత్తాన్ని లబ్ధిదారుని పేర ఋణం మంజూరు చేసిన బ్యాంకుకు పంపుదురు.

సహకార మరియు ప్రయివేటు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులకయితే వారు మంజూరుచేసిన మొత్తం ఋణము విడుదల చేసిన తరువాత డాక్యుమెంట్లు పంపినచో మార్జిన్ మనీని మంజూరుచేసి విడుదల చేయబడును.

## మార్జిన్ మనీ ప్రాధాన్యతాంశములు

ఎ. మార్జిన్ మనీ పథకము వ్యక్తులకు, (గ్రామీణ వృత్తి కళాకారులకు) రిజిష్టరు చేయబడిన సంస్థలకు, సంఘాలకు, ట్రస్టులకు స్వయం సహాయక బృందాలకు వర్తిస్తుంది.

బి. ఈ మార్జిన్ మనీ పథకము జాతీయ, సహకార, ప్రైవేటు షెడ్యూలు కమర్షియల్ మరియు గ్రామీణ బ్యాంకుల నుండి ఋణము పొందిన ప్రాజెక్టులకు వర్తిస్తుంది.

సి. మార్జిన్ మనీ పథకము గ్రామీణ పరిశ్రమలకు మాత్రమే వర్తిస్తుంది. రూ. 25.00 లక్షల పథక వ్యయము వరకు వ్యక్తులకు, సహాయక బృందాలకు పారిశ్రామిక సహకార సంఘాలకు మరియు సంస్థలకు (1860 ఏక్ట్/1330 ఫస్లీననుసరించి రిజిష్టరు కాబడినవి). రూ. 25.00 లక్షల వ్యయమున్న ప్రాజెక్టులలో మొదటి రూ. 10.00 లక్షల వరకు 25 శాతము / 30 శాతము మార్జిన్ మనీ వర్తిస్తుంది. ఆపై ప్రాజెక్టులకు అదనముగా 10 శాతము వర్తించును. మొత్తం ప్రాజెక్టు ఋణంపై 4.00 లక్షల నుండి 4.50 లక్షలకు గరిష్టముగా మార్జిన్ మనీ మంజూరు చేయబడును.

డి. 10 శాతము స్వంత పెట్టుబడి గలిగిన ప్రాజెక్టులకు మాత్రమే మార్జిన్‌మనీ పథకము వర్తిస్తుంది. అయితే షెడ్యూలు కులాలు / జాతులు / ఇతర వెనుకబడిన తరగతులు / మహిళలు / వికలాంగులు / మాజీ సైనికులకు మరియు మైనారిటీలకు స్వంత పెట్టుబడి 5 శాతము పెట్టవలెను.

ఇ. సాధారణ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు జాతీయ బ్యాంకులు పథక వ్యయములో 90 శాతము, ఇతర వర్గాలకు చెందిన లబ్ధిదారులకు పథక వ్యయములో 95 శాతము ఋణముగా మంజూరు చేయవలసియుండును. అలా 90/95 శాతము ఋణము మంజూరు చేసిన ప్రాజెక్టులకు మార్జిన్ మనీ పైన తెలిపిన పరిమితులకు లోబడి మొత్తము ప్రాజెక్టు వ్యయం మీద మంజూరు చేయబడుతుంది.

యఫ్. మార్జిన్ మనీ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపములో రెండు సంవత్సరముల వరకు లబ్ధిదారుని పేరుమీద ఋణము మంజూరు చేసిన బ్యాంకులో డిపాజిట్ చేయుదురు. ఆ రోజు నుంచి అంత మొత్తానికి బ్యాంకులో తీసుకున్న ఋణములో మార్జిన్ మనీ డిపాజిట్ చేసిన మొత్తమునకు సమానముగా బ్యాంకు వారికి వడ్డీ చెల్లించనవసరం లేదు.

జి. మార్జిన్ మనీ సబ్సిడీ రూపములో ఇవ్వబడుతుంది. అయితే ఈ మార్జిన్ మనీని మొదట వడ్డీలేని ఋణముగా భావించెదరు. పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభించిన రోజునుండి రెండు సంవత్సరముల తరువాత అనగా పరిశ్రమ పరిపూర్ణముగా అమలు జరిపి నిబంధనలకు అనుగుణముగా ఉపాధి కల్పించిన తరువాత మార్జిన్ మని సబ్సిడీగా మార్చెదరు.

హెచ్. బ్యాంకు ఋణ చెల్లింపు 36 నెలల వాయిదాలకు పైబడి వుండవలెను.

ఐ. ప్రాజెక్టు వ్యయములో భూమి కొనుగోలు విలువ చేర్చరాదు.

జె. భవనము, యంత్రపరికరములు, వ్యాపార ధనము మాత్రమే ప్రాజెక్టు వ్యయముగా నిర్ణయించడమయినది.

కె. బ్యాంకువారు మంజూరుచేసిన ఋణములో భవనమునకు, యంత్ర పరికరములకు మరియు వ్యాపార ధనమునకు తప్పక కేటాయించవలెను.

యల్. బ్యాంకువారు ప్రాజెక్టు వ్యయంలో వ్యాపార ధనము మాత్రమే మంజూరుచేసిన యెడల ఖాదీబోర్డు మార్జిన్ మనీ పథకము వర్తించదు.

యమ్. బ్యాంకువారు ఋణాన్ని గ్రామీణ ఉపాధి కల్పనాపథకం క్రిందనే మంజూరు చేయవలెను. దీన్ని విధిగా బ్యాంకువారు ఋణమంజూరీ పత్రములో పేర్కొనవలెను.

## మార్జిన్ మనీ మంజూరుకు క్రింద పేర్కొన్న డాక్యుమెంట్లు సమర్పించవలసి ఉంటుంది

1. బ్యాంకు మేనేజరు నుంచి ఋణము మంజూరు గురించి అంగీకారపత్రం, దానిలో ఋణము ఎంత, వడ్డీ ఎంత, ఋణ వాయిదాలు, వగైరా వివరాలతో కూడిన లేఖ.
2. ప్రాజెక్టు రిపోర్టు మరియు లబ్ధిదారుని ఫొటో.
3. జిల్లా పరిశ్రమల కేంద్రము నుంచి చిన్నతరహా పరిశ్రమల రిజిస్ట్రేషన్ పత్రము (నకలు).
4. బ్యాంకులో ఋణమునకు సమర్పించిన దరఖాస్తు (నకలు).
5. బ్యాంకువారి అప్రైజల్ రిపోర్టు (నకలు).
6. బ్యాంకు ఋణము మంజూరు చేసిన పత్రము (నకలు).
7. బ్యాంకు లెడ్జర్ నకలు (ఋణము విడుదల వివరములతో).
8. లబ్ధిదారుని పొదుపు ఖాతా నకలు, దానిలో లబ్ధిదారుని పెట్టుబడి వేసినట్లు మరియు విడుదల చేసినట్లు దాఖలాలతో.
9. పరిశ్రమను నడుపుటకు / షెడ్ నిర్మించుటకు గ్రామ పంచాయితీ అనుమతి (నకలు).
10. షెడ్ నిర్మాణము జరిగినచో దానికి సంబంధించిన ఫొటోలు, యంత్ర పరికరములు కొనుగోలుకు సంబంధించిన బిల్లుల కాపీలు మరియు ఫొటోలు.
11. విద్యుచ్ఛక్తి సరఫరా మంజూరుకు సంబంధించిన ఉత్తరపు నకలు, పరిశ్రమకు కావలసిన ఇతర పర్మిషన్స్ (ఎ.పి.జి.యస్.టి., సి.యస్.టి., పొల్యూషన్, భవనం, యంత్రపరికరముల ఇన్సూరెన్స్) లబ్ధిదారుని పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు రెండు.
12. ఖాదీబోర్డు మార్జిన్ మనీ దరఖాస్తు ఫారమ్.

## మార్జిన్ మనీ సర్దుబాటు

మార్జిన్ మనీ డిపాజిట్ చేసిన రోజునుంచి రెండు సంవత్సరములు పరిశ్రమను నడుపుచూ, బ్యాంకు చెల్లించవలసిన వాయిదాలు సకాలంలో చెల్లిస్తూ పరిశ్రమకు సంబంధించిన జమాఖర్చు, ఉపాధి కల్పన మరియు ఉత్పత్తి అమ్మకములకు సంబంధించిన లెక్కలు బ్యాంకు ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా ఉప/సహాయ సంచాలకులకు నివేదిక పంపాలి.

మార్జిన్ మనీ డిపాజిట్ చేసిన రోజునుంచి, రెండు సంవత్సరముల తర్వాత జిల్లా ఉప/సహాయ సంచాలకులు పరిశ్రమను తనిఖీచేసి, పైన తెలిపిన నిబంధనల మేరకు ఉన్నయెడల బ్యాంకులో ఉన్న మార్జిన్ మనీని సబ్సిడీగా మార్చుతారు.

బ్యాంకువారు ఎట్టి పరిస్థితులలోను జిల్లా ఉప/సహాయ సంచాలకుల అనుమతి లేకుండా, మార్జిన్‌మనీని లబ్ధిదారుని ఋణమునకు సర్దుబాటు చేయుటకు అధికారము లేదు.

## మార్జిన్ మనీ సర్దుబాటు చేసేందుకు సమర్పించవలసిన పత్రములు

1. జిల్లా ఉప/సహాయ సంచాలకులకు లబ్ధిదారుని నుంచి మార్జిన్ మనీని సబ్సిడీగా మార్చమని దరఖాస్తు.
2. బ్యాంకు నుంచి లెటరు, ఎంత ఋణము మంజూరు చేశారు, ఎంత ఋణము విడుదల చేశారు, ఎంత ఋణము లబ్ధిదారుడు వినియోగించకున్నాడు, ఏదేని కారణముల వలన బ్యాంకువారు మంజూరుచేసిన సొమ్ము విడుదల చేయని యెడల దానికి అనుగుణముగా మార్చిన మార్జిన్ మనీని తిరిగి వెనుకకు రప్పించబడును.
3. ఫిక్స్‌డ్ డిపాజిట్ రశీదు కాపీలు.
4. బ్యాంకు లెడ్జరు కాపీలు/ కరెంటు ఖాతా మరియు సేవింగ్స్ ఖాతావి, కిస్తీ చెల్లింపుల వివరములతో
5. ప్రోగ్రెస్ రిపోర్టులు, ఉత్పత్తి, అమ్మకము, పనివారల లెక్క, వారి జీతముల వివరములతో, లబ్ధిదారుడు, సర్పంచి, బ్యాంకు మేనేజరు సంతకముతో ఉండాలి.
6. యుటిలైజేషన్ సర్టిఫికేట్ (ఖాదీబోర్డువారి నమూనా ప్రకారము) లబ్ధిదారుడు, బ్యాంకు మేనేజరు సంతకము చేయాలి.
7. పరిశ్రమ స్థాపించిన రోజు నుంచి మార్జిన్ మనీని సబ్సిడీగా మార్చేరోజు వరకు చెల్లించిన విద్యుత్తు బిల్లుల నకలు.
8. బ్యాలన్స్ షీట్, ట్రేడింగ్ అకౌంట్, లాభనష్టాల ఖాతాలు ప్రారంభం నుంచి రెండు సంవత్సరాలకు.
9. పరిశ్రమకు సంబంధించిన ఫోటోలు క్రింద పేర్కొన్న వివరములతో.
10. పరిశ్రమ భవనముపై పరిశ్రమ పేరున్న బోర్డుమీద ప్రొప్రయిటరు పేరు, చిరునామా, ఆర్థిక సహాయము చేసిన బ్యాంకు పేరు, ఊరు, ఖాదీ బోర్డు యొక్క పేరు మరియు పథకము పేరు విధిగా వ్రాయవలెను.

పైన తెలిపిన పత్రములు సమర్పించిన తరువాత జిల్లా ఉప/సహాయ సంచాలకులు, పరిశ్రమను సందర్శించి తనిఖీ రిపోర్టు తయారుచేసి బ్యాంకువారికి మార్జిన్‌మనీని సబ్సిడీగా మార్చమని ఉత్తర్వులు జారీచేసెదరు.

# ఆమోదిత పరిశ్రమలు (సోదాహరణగా)

## విభాగం - 1 : ఖనిజ (ధాతు) సంబంధిత పరిశ్రమలు

1. కుమ్మరి పరిశ్రమ, 2. దేశవాళి సున్నం, సున్నపురాయి తదితర సున్నపు వస్తువుల పరిశ్రమ, 3. రాళ్ళు కొట్టుట, ముక్కలు చేయుట, మలచుట, దేవాలయములకు, భవనములకు అవసరమగు రాళ్ళను చెక్కుట, 4. రాతి ద్వారా వాడుక వస్తువులను తయారుచేయుట, 5. రాతి పలకలు, బలపములు తయారుచేయుట, 6. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తయారుచేయుట, 7. పాత్రలను శుభ్రపరచు పొడి, 8. పొట్టుతో తయారగు వంటచెరకు, 9. బంగారం, వెండి, రాయి, గవ్వ, సింథటిక్ పదార్థములతో వస్తువులు చేయుట, 10. గులాలు, రంగోలి తయారుచేయుట, 11. గాజులు తయారు చేయుట, 12. వార్నీషు, డిస్టెంపరు, రంగులు తయారుచేయుట, 13. గాజు బొమ్మల తయారీ, 14. గాజులతో అలంకరణ సామగ్రి తయారీ, 15. రత్నముల తయారీ.

## విభాగం - 2 : అటవీ సంబంధిత పరిశ్రమలు

16. హాండ్ మేడ్ పేపర్, 17. కత్తా తయారుచేయుట, 18. జిగురు, గుగ్గిలం తయారుచేయుట, 19. లక్క వస్తువుల తయారీ, 20. అగ్గిపెట్టెల పరిశ్రమ, బాణాసంచా, అగరవత్తులు తయారుచేయుట, 21. పేము, వెదురు పని, 22. కాగితపు దొన్నెలు, పళ్ళెములు, సంచులు, కాగిత సంబంధిత వస్తువులు తయారుచేయుట, 23. నోట్ పుస్తకముల బైండింగ్, కవర్లు, చిట్టా పుస్తకాలు, కాగితాలతో తయారు చేయబడు ఇతర స్టేషనరీ సామగ్రి, 24. కస్ కస్ తట్టీలు, చీపుళ్ళు తయారుచేయుట, 25. అటవీ ఉత్పత్తులు సేకరించుట, భద్రపరచుట, 26. ఫోటో ఫ్రేములు, 27. జనపనార వస్తువులు తయారుచేయుట.

## విభాగం - 3 : వ్యవసాయ, ఆహార సంబంధిత పరిశ్రమలు

28. పప్పులు, ధాన్యములు, సుగంధ వస్తువులు, చిరుధాన్యములు, మసాలా మొదలగునవి తయారుచేయుట, 29. సేమియా తయారీ, 30. పిండిమర, 31. దాలియా తయారీ, 32. ధాన్యం పొట్టుతీయుట, 33. తాటి బెల్లం తయారుచేయుట, 34. చెరకు బెల్లం మరియు ఖండసారి తయారుచేయుట, 35. దేశవాళి తీపి తినుబండారములు తయారుచేయుట, 36. రసవంతి మరియు చెరకు రసము చేయుట, 37. తేనెపట్టు, 38. పళ్ళను, కూరగాయలను నిల్వచేయుట, భద్రపరచుట, రసములు, పచ్చళ్ళు తయారుచేయుట, 39. గానుగ - నూనె పరిశ్రమ, 40. మెన్థాల్ ఆయిల్ తయారీ, 41. కొబ్బరి పీచు ఇతర నార వస్తువుల తయారీ, 42. మందుల తయారీకై అడవిలో లభించు తీగలు, మొక్కలు మరియు ఫలముల సేకరణ, 43. జొన్న, రాగులు శుభ్రపరచుట, 44. రెల్లుగడ్డితో దండలు, చాపలు ఇతరముల తయారీ, 45. జీడిపప్పు తయారుచేయుట, 46. ఆకుతో దొన్నెలు తయారుచేయుట, 47. పాల పదార్థములు తయారుచేయుట, 48. పశువుల మరియు కోళ్ళ దాణా తయారీ.

## విభాగం - 4 : పాలిమారు, రసాయనిక పరిశ్రమలు

49. కుటీర, చర్మ పరిశ్రమలకు సంబంధించిన మృత కళేబరాల వినిమయము, తోళ్ళను పూనుట, పదనుపరచుట, ఇతర చర్మసంబంధిత పరిశ్రమ, 50. కుటీర సబ్బు పరిశ్రమ, 51. రబ్బరు వస్తువులు తయారుచేయుట, 52. రెగ్జిన్, పి.వి.సి. వస్తువులు తయారుచేయుట, 53. కొమ్ములతో, ఎముకలతో, దంతములతో వస్తువులు తయారుచేయుట, 54. మైనపు వత్తులు, కర్పూరము, సీలింగు మైనము తయారుచేయుట, 55. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయుట (పర్యావరణానికి నష్టము కలిగించనివి), 56. బొట్టు, 57. గోరింటాకు, 58. పరిమళ నూనెలు (సుగంధ నూనె) తయారుచేయుట, 59. షాంపు తయారుచేయుట, 60. తలనూనెలు తయారుచేయుట, 61. డిటర్జెంట్, బట్టలు శుభ్రపరచు సబ్బులు, పొడి తయారుచేయుట.

## విభాగం - 5 : సాంకేతిక, సహజశక్తి

62. వడ్రంగం, 63. కుమ్మరిపని, 64. గృహోపకరణ అల్యూమినియం పాత్రలు తయారుచేయుట, 65. మిథేన్, ఎరువు తయారుచేయుటకు ఉపయోగించు పశువుల పేడ ఇతర పనికిరాని చెత్త జంతు మృత కళేబరముల, మరుగుదొడ్లద్వారా లభించు ఇంధన శక్తి, 66. సేంద్రియ ఎరువుల తయారీ (వానపాముల విసర్జన మొ॥వి), 67. గుండుసూదులు, క్లిప్పులు, పిన్నీసులు, స్టే పిన్నులు మొదలగునవి తయారుచేయుట, 68. అలంకార బల్బులు, సీసాలు, గ్లాసులు మొదలగు వాటి తయారీ, 69. గొడుగుల కూర్పు, 70. సౌర మరియు వాయు శక్తి పరికరాలు, 71. చేతితో చేయు ఇత్తడి పాత్రలు, 72. చేతితో చేయు రాగిపాత్రలు, 73. చేతితో చేయు కంచుపాత్రలు, 74. ఇత్తడి, రాగి, కంచు ధాతువులతో చేయబడు ఇతర వస్తువులు, 75. రేడియో తయారుచేయుట, 76. రేడియో అనుసంధించబడిన / లేని కేసెట్ ప్లేయరు తయారుచేయుట, 77. రేడియో అనుసంధింపబడిన / లేని కేసెట్ రికార్డర్ తయారుచేయుట, 78. వోల్టేజ్ స్టెబిలైజరు తయారుచేయుట, 79. ఎలక్ట్రానిక్ గడియారములు, అలారం గడియారములు తయారుచేయుట, 80. మలచబడిన నగిషీగా చెక్కబడిన కర్రసామగ్రి, 81. రేకుడబ్బాలు తయారుచేయుట, 82. మోటారు వైండింగు, 83. వైరుతో వలలు చేయుట, 84. ఇనుపగ్రిల్స్, 85. గ్రామీణ రవాణా వాహనముల తయారీ – చేతిబండ్లు, ఎద్దుబండ్లు, చిన్న పడవలు, సైకిళ్ల కూర్పు, సైకిలు రిక్షాలు, మోటారుబండ్లు మొదలగునవి, 86. సంగీత వాయిద్య పరికరముల తయారీ.

## విభాగం - 6 : వస్త్రపరిశ్రమ (ఖాదీయేతర)

87. పోలి వస్త్రములు, 88. లోక్ వస్త్ర, 89. హోజియరీ, 90. ధారణ వస్త్రములు తయారుచేయుట, 91. బాతిక్ పని, 92. బొమ్మల తయారీ (గుడ్డతో), 93. దారపు ఉండలు, ఊలు ఉండలు, లేసు తయారీ. 94. ఎంబ్రాయిడరీ, 95. గాజు గుడ్డ తయారీ, 96. స్టౌ వత్తుల తయారీ, 97. కార్పెట్ తయారీ.

## విభాగం - 7 : సేవా సంబంధ పరిశ్రమ

98. బట్టలు చలువ చేయుట (లాండ్రీ), 99. క్షౌర వృత్తులు, 100. నీటిపంపుల పని, 101. గృహోపకర, ఎలక్ట్రానిక్స్ సంబంధిత వస్తువులను మరమ్మత్తు చేయుట, 102. డీజిల్ ఇంజన్లు, పంపుసెట్లు మరమ్మత్తు చేయుట, 103. టైర్ వల్కనైజింగ్, 104. వ్యవసాయ సంబంధిత పంపుసెట్లు, మందుజల్లు పరికరాలు మరమ్మత్తు చేయుట, 105. లౌడ్ స్పీకర్లు, యాంప్లిఫైయర్లు, మైకులు మొదలగు శబ్ద పరికరాలు అద్దెకిచ్చుట, 106. బేటరీ ఛార్జింగ్, 107. ఆర్టుబోర్డులు వ్రాయుట, 108. సైకిళ్ళు మరమ్మత్తు దుకాణాలు, 109. టాపీపనులు, 110. బ్యాండుమేళము, 111. మద్యము సరఫరా చేయని శాఖాహార దాబా, 112. టీ స్టాల్, 113. అయొడైజ్డ్ ఉప్పు.

**ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్, ముంబాయి వారి సర్క్యులర్ తేది 31-3-99/19-4-99 ద్వారా ఖాదీ కమీషన్ పరిధిలోనికి రానటువంటి పరిశ్రమలు :**

1. ఖాదీ కమీషన్ వారి సిద్ధాంతాలకు సంబంధించని ఏ పరిశ్రమ అయినా గానీ / వ్యాపారము గాని, మాంసమును ముడిసరుకుగా వంట తయారీలో గాని వడ్డించుటలోగాని వాటిని ఉపయోగించరాదు. 2. సిగరెట్లు, కిళ్ళీలు, చుట్టలు, సారా మొదలైన మత్తుపదార్థములు ఉపయోగించి చేయు వస్తువులు, 3. ఏదైనా పరిశ్రమ గాని / వ్యాపారము గాని, వ్యవసాయమునకు సంబంధించిన పంటలు, టీ, కాఫీ, రబ్బరుచెట్ల పెంపకము, కాయ, పండ్ల తోటల పెంపకము, పూలతోట పెంపకము, చేపల పెంపకము, పందుల పెంపకము, కోళ్ళ పెంపకము మరియు పశువుల (గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు పెంపకము మొదలగునవి). 4. ఏదైనా పథకములో విద్యుచ్ఛక్తిని ఉపయోగించి దారము తీయుట, బట్టలు నేయుట, మిల్లు దారమును, బట్టను ఉపయోగించి తయారుచేయు వస్తువులు, 5. పర్యావరణ కాలుష్యమును కలిగించు పథకములు, పాలిథిన్ సంచులు (20 మైక్రాన్లకు తక్కువగా వున్నవి) మరియు ఏదైనా వస్తువుల ఉత్పత్తుల వలన పర్యావరణ కాలుష్యము కలుగునో ఆ పరిశ్రమలు ఖాదీ గ్రామీణ పరిశ్రమల క్రిందకి రావు.

**పైన పేర్కొనబడిన గ్రామీణ పరిశ్రమలే కాకుండా ఇతర పరిశ్రమలు కూడా ఈక్రింద పొందుపరచిన అంశములకు అనుగుణముగా ఉన్నయెడల మార్జిన్ మనీ పథకము వర్తింపచేయబడును.**

1. గ్రామీణ పరిశ్రమ అయి వుండవలయును.
2. 20,000 జనాభాకు మించని గ్రామము.
3. ప్రతి రూ. 50,000/-ల పెట్టుబడికి (భవనము మరియు యంత్రములపై పెట్టుబడి మాత్రమే) ఒక ఉపాధి కల్పించవలయును.
4. ప్రాజెక్టు వ్యయములో 5 శాతము / 10 శాతము లబ్ధిదారుని పెట్టుబడి.
5. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ వారు ప్రకటించిన నెగెటివ్ లిస్ట్‌లో లేని పరిశ్రమ.

**మరిన్ని వివరాలకు సంబంధిత జిల్లా ఉప/సహాయ సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల మండలిని సంప్రదించగలరు.**

ప్రధాన కార్యాలయంలో : సంయుక్త సంచాలకులు, ఫోన్ : **94408 14600 & 23397353**
ఉప సంచాలకులు, ఫోన్ : **94408 14602**
ప్రజా సంబంధాల అధికారి, ఫోన్ : **94408 14607**